
# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

18 వ వసంతంలోకి


సోమవారం 4 ఫిబ్రవరి 2025

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలి
## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....జిల్లాలో ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్క పొలిటికల్ పార్టీ, ఇండిపెండెంట్ అభ్యర్థి తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.సోమవారం మెదక్ జిల్లా నిజాంపేట్ మండల క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను సంబంధిత తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ మరియు టీచర్స్ ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని 21 మండలాల పరిధిలో గ్రాడ్యుయేట్ ( 22) టీచర్స్- (21) మొత్తం -43 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. ఈ ఎన్నికలకు బ్యాలెట్ పేపర్స్ ఉపయోగిస్తారని, అవసరమగు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసుకున్నట్లు చెప్పారు.ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను పొలిటికల్ పార్టీలు తప్పనిసరిగా సంబంధిత



ఆర్డీవోల దగ్గర అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు.జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ కుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం
## : తహసిల్దార్ రజనీకుమారి



రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రామాయంపేట తహసిల్దార్ రజని కుమార్ పేర్కొన్నారు. రామాయంపేట పట్టణంలో తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో నేడు మండల వ్యాప్తంగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు ప్రజల నుండి వచ్చాయని తెలిపారు.ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ప్రజావాణి కార్యక్రమం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.మండల పరిధిలోని ప్రజలు పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు నేరుగా తమకు అందజేయాలని,ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## వెంకటేశ్వర వైన్స్ లో మద్యం సేవించి వ్యక్తి మృతి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తాలో గల వెంకటేశ్వర వైన్స్ లో తూప్రాన్ కు చెందిన శ్రీనివాస్ గౌడ్(35) మద్యం సేవించి అనుమానాస్పద స్థితిలో చనిపోయాడు. శ్రీనివాస్ గౌడ్ మరి కొందరు వ్యక్తులతో కలిసి ఆదివారం మధ్యాహ్నం నుండి వెంకటేశ్వర వయసులో మద్యం సేవిస్తున్నాడు రాత్రి 8 గంటల సమయంలో పర్మిట్ రూంలో గల టేబుల్ పైన పడిపోయి చనిపోయాడు. విషయం తెలుసుకున్న ఎస్సై శివానందం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ పై జాతీయ వర్క్ షాప్

◆ ఆసక్తిగల ఈనెల 11వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవచ్చు - వక్తలుగా ప్రముఖ అధ్యాపకులు



పటాన్ చెరు మేజర్ న్యూస్: గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం)లు, జనరేటివ్ ఏఐ' అనే అంశంపై ఈనెల 13-14 తేదీలలో జాతీయ వర్క్ షాప్ను నిర్వహించనున్నారు. ఇందులో పాల్గొనే వారికి ఆ రెండు అంశాలపై పరివర్తనాత్మక ప్రపంచంలో బలమైన పునాదిని అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ఎల్ఎల్ఎంలు, జనరేటివ్ ఏఐ పద్ధతులను అమలు చేయడంలో వారి నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసినట్టు కార్యశాల నిర్వాహకులు డాక్టర్ మోతాహర్ రెజా, డాక్టర్ బీ.ఎం.నాయుడు తెలియజేశారు. ఎల్ఎల్ఎం, జనరేటివ్ ఏఐల పరిచయం, ఏఐలో నీతి, సవాళ్లు, రియల్-వరల్డ్ అప్లికేషన్లు, కేస్ స్టడీస్ వంటి అనేక కీలకమైన అంశాలను ఈ రెండు రోజుల కార్యక్రమంలో విశదీకరిస్తామన్నారు. ఇందులో పాల్గొనే వారు వివిధ డొమైన్ లలో ట్రాన్స్ ఫార్మర్ ఆర్కిటెక్చర్ లు, జనరేటివ్ టెక్స్ట్ మోడళ్లు, మల్టీమోడల్ ఏఐ అప్లికేషన్ లతో సహా ఏఐలో అత్యాధునిక పురోగతులను అన్వేషించే అవకాశాన్ని కూడా పొందుతారని తెలిపారు.ప్రతిష్టాత్మక సంస్థలకు చెందిన గౌరవనీయమైన రీసోర్స్ పర్సన్ లు ఆయా సెషన్ లకు నాయకత్వం వహిస్తారని, వారిలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సిబా ఉదగత, కోల్ కతా ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్ స్టిట్యూట్ ప్రొఫెసర్ అన్సుమన్ బెనర్జీ, ఐఐటీ ఖరగ్ పూర్ ప్రొఫెసర్ అనిమేష్ ముఖర్జీ, ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ మౌనేంద్ర శంకర్ దేశర్కర్, బెంగళూరులోని శామ్ సంగ్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ ప్రవీణ్ ఉన్నట్టు వారు పేర్కొన్నారు.ఈ వర్క్ షాపులో విద్యావేత్తలు, పరిశోధక విద్యార్థులు, బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ స్థాయి విద్యార్థులు పాల్గొనవచ్చని, వారు ఏఐ, డేటా సైన్స్ రంగాలలో సమగ్ర జ్ఞానం, ఆచరణాత్మక అనుభవం, విలువైన పరిశ్రమ అంతర్దృష్టులు, నెట్ వర్కింగ్ అవకాశాలు, ఈ రంగంలో భవిష్య పురోగతికి సంసిద్ధతను పొందవచ్చన్నారు.ఆసక్తి గలవారు ఈనెల 11వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని, ఇతరత్రా వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్తలు డాక్టర్ కె. కృష్ణ 99080 85343 లేదా డాక్టర్ డి. మల్లికార్జనరెడ్డి 98493 17334 లను సంప్రదించవచ్చని లేదా %ఎనెబఎ-ఝతీఅఏస్త్రఱఎ.వఎబ / ఎఆశీశీఎఅజూఖఏస్త్రఱఎ.వఎబ% కు ఈ-మెయిల్ చేయాలని నిర్వాహకులు సూచించారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పొన్నాల మల్లేశం



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ బండ చర్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన పొన్నాల మల్లేశం ఎన్నికయ్యారు. ఆయనతోపాటు గౌరవ అధ్యక్షులుగా బొందని రాజమల్లు, అధికార ప్రతినిధిగా కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా పరమేష్, ఉపాధ్యక్షుడిగా హరీష్, కార్యదర్శిగా ప్రశాంత్ సోమవారం తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మల్లేశం మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసి, ఎస్సి రిజర్వేషన్ అమలు కోసం తనవంతు పోరాటాన్ని నిర్వహిస్తామని అన్నారు.

# జూబ్లీహిల్స్‌లో అనంత్ డైమండ్స్ తెలంగాణ ఫ్లాగ్షిప్ షోరూమ్ ప్రారంభం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్;అనంత్ డైమండ్స్ తెలంగాణ ఫ్లాగ్షిప్ షోరూమ్ను మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ శైలజా కిరణ్, కమీషనర్ హ్యాండ్లూమ్ టెక్స్టైల్ ఏపీ రేఖా రాణి తో పాటు అనంత్ డైమండ్స్ అధినేత వెంకట భాను ప్రకాష్, విష్ణు ప్రియ కలసి జూబ్లీహిల్స్ రోడ్ నెం.46ఏ లో ప్రారంభించారు. అనంత్ డైమండ్స్ సంప్రదాయం ఆవిష్కరణల సమ్మేళనంతో భారతీయ క్లాసిక్ జ్యువెలరీలో అత్యంత ప్రసిద్ధి చెందిన కళను సూచిస్తాయి. కష్టపడే తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించగలరని మార్గదర్శి ఎండి శైలజ కిరణ్ అన్నారు. ఆ విధంగా హార్డ్ వర్క్ చేయడం ద్వారానే భాను ప్రకాష్ విష్ణుప్రియ డైమండ్ రంగంలో రాణిస్తున్నారని ఆమె ప్రస్తావించారు. 13 సంవత్సరాల క్రితం విజయవాడలో తొలి బ్రాంచ్ ప్రారంభించారు అని తెలిపారు. అక్కడ నుంచి అంచలంచలాగా ఎదుగుతూ ఇవాళ హైదరాబాదులో బ్రాంచ్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. వాళ్ళకంటూ ఒక ప్రత్యేకమైన డిజైన్తో మంచి నాణ్యమైన ఆభరణాలను అందిస్తూ ఈ రంగంలో రాణించడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఇలాగే మరిన్ని విజయాలు అందుకుంటూ ముందుకు పోవాలని ఆ భగవంతుడి ఆశీస్సులతోపాటు మీ అందరి ఆశీస్సులు వారికి అందించాలని తెలిపారు.అనంత్ డైమండ్స్ గోల్డ్, డైమండ్స్లో అధునాతన క్రియేషన్స్ ఇది కొత్త తరం ఆధునిక వధువుల కోసం గోల్డ్, డైమండ్స్లో మనకి అనుగుణంగా తయారు చేయబడతాయి, ప్రతి రాయి యొక్క ఆకృతిని అనుభవజ్ఞులైన చేతితో జాగ్రత్తగా అధ్యయనం చేసి ఉత్తమ గ్రేడ్ ఎ వజ్రాలను ఎంచుకొని మన అభిరుచికి అదునుగా డిజైన్ చేసి ఇవ్వడం లో అనంత డైమండ్స్ ప్రత్యేకం అని రేఖ రాణి తెలిపారు. విజయవాడ లో పదమూడు సంవత్సరాలు మ అనుభవం తో ఇవుడు హైదరాబాద్ లో మా షోరూం అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందం మరియు మా కఠినమైన ఎంపిక ప్రక్రియ, బాధ్యతాయుతమైన సోర్సింగ్ మరియు నైపుణ్యం పట్ల నిబద్ధత, అత్యంత జాగ్రత్తగా ఎంపిక చేసిన వజ్రాలు ఆభరణంలో చేరేలా చూసుకోండి. మీరు కట్, క్లారిటీ, కలర్ మరియు క్యారెట్ సైన్స్లో పాజ్ లో ఈ రాళ్లను ఒక అద్భుతమైన కళాఖండంగా మరియు మిరుమిట్లు గొలిపే విధానంలో లో పొందుపరిచిన అద్భుతమైన కళాత్మకతను పరిశీలించండి అని ★వెంకట భాను ప్రకాష్ తెలిపారు. టెంపుల్ జ్యువెలరీ అనేది కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు, మన గతానికి సుపరిచితమైన ఇంకా తెలియని సూచన. బంగారు ఆభరణాల విలాసవంతమైన చరిత్ర శతాబ్దాల క్రితమే ప్రారంభమైంది, మనలో చాలామంది మన ముత్తాతలను ఛాయాచిత్రాలలో చాలా అరుదుగా చూస్తారు, అయినప్పటికీ వారి ఆభరణాలు తరతరాలకు అందించబడుతున్నాయి. టెంపుల్ జ్యూయలరీ మా హోమ్ గ్రౌండ్ మరియు మేము చరిత్ర నుండి స్ఫూర్తిని పొంది భవిష్యత్తు కోసం వారసత్వాన్ని సృష్టిస్తాము. చక్కటి ఆభరణాల పట్ల మా అభిరుచి, ప్రశంసలు క్లాసిక్ డిజైన్లను తయారు చేయడంలో, వాటిని ఆశ్చర్యపరిచే అంశాలను జోడించడంలో ముందుంటాయి.జాదౌ జ్యువెలరీ, వెయ్యి సంవత్సరాల నాటి కళారూపం, వేడుకల యొక్క మాయా అంశాలను రూపొందించడానికి హస్తకళాకారుల సమూహాలు - ఘరియాస్, మీనాకర్, సునార్ - నిపుణుల నైపుణ్యం, సమ్మేళనం. అనంత్ డైమండ్స్ వద్ద, మీరు ఎంచుకోవడానికి మరియు మీ అనుకూల డిజైన్లను రూపొందించడానికి మా వద్ద చాలా డిజైన్లు ఉన్నాయి. మీ కలల ప్రకటన భాగాన్ని రూపొందించడానికి మీ సృజనాత్మక భాగస్వామిగా మాతో పాలుపంచుకోండి.

# కేంద్ర బడ్జెట్‌లో వివక్షకు కాంగ్రెస్ నిరసన



దుందిగల్ మేజర్ న్యూస్ : కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్షకు కాంగ్రెస్ నిరసనగా చేపట్టింది. తెలంగాణను కేంద్రం నిర్లక్ష్యం చేయడంపై ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. సోమవారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం తెలంగాణకు అన్నీ రంగాల్లోనూ తీరని అన్యాయం చేసింది. ఏ రంగానికి కూడా ఆశించిన మేర నిధులు కేటాయించకుండా వివక్ష చూపించిందని కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, జీహెచ్ఎంసీ 8 డివిజన్ల అధ్యక్షులు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా నియోజకవర్గ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టెస్ట్ డ్రైవ్ చేస్తామని బైక్‌ల దొంగతనం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : టెస్ట్ డ్రైవ్ చేస్తామని బైక్ లను దొంగతనం చేసిన సంఘటన బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సోమవారం బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ మీడియా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాలు విక్రయించే ఒఎల్ఎక్స్ యాప్ ను ఆసరాగా చేసుకుని, టెస్ట్ డ్రైవ్ చేస్తామని, నమ్మించి బైకులను దొంగిలించే ముగ్గురు సభ్యుల ముఠాను బాచుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. నిందితులపై మియాపూర్, బాచుపల్లి, జగద్గిరిగుట్ట, కె పి హెచ్ బి పలు పోలీస్ స్టేషన్ పరిధిలలో కేసులు ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 6 ద్విచక్ర వాహనాలు స్వాదీన పరుచుకుని, నిందితులను రిమాండ్ కు తరలించారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యచేత వినయం, వినయం చేత జ్ఞానం, జ్ఞానం చేత ధనం, ధనం చేత అధికారం సంప్రాప్తిస్తాయి. దొంగలు దోచుకోలేనిది, నలుగురికి పంచగల శక్తి విద్యకు మాత్రమే ఉంది. సమాజంలో విద్య కలిగినవాడు ధనవంతుడి కన్నా గొప్పవాడని, ఎక్కడైనా బతకేయగలుగుతాడు. సోమవారం సకలవిద్యా స్వరూపిణి సరస్వతీ దేవి జన్మదినమైన వసంత పంచమి వేడుకలు 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి మాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, పాఠశాలలో నూతనంగా చేరబోతున్న చిన్నారులకు, పంతుల్లచే అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్, కరెస్పాండెంట్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; శ్రీ కృష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో వసంత పంచమి పండుగ సందర్భంగా చిన్నారులకు సామూహికంగా, శాస్త్ర యుక్తంగా అక్షరాభ్యాసం జరుపబడింది. అక్షరాభ్యాస మహోత్సవంలో పాల్గొని చిన్నారుల అక్షరాభ్యాసం అనే మొదటి అడుగు మహా సరస్వతి అమ్మవారి సన్నిధిలో ప్రారంభించారు. విశేషంగా బాసరలో అమ్మవారి పాదాల దగ్గర పూజించినటువంటి కుంకుమ, మహా సరస్వతి అమ్మవారి యంత్రము బాసర నుంచి తెప్పించి చిన్నారులకు ఇవ్వడం జరిగింది. ఈ మహోత్సవంలో పాఠశాల చైర్మన్ శిరీష శంకర్. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషా మీనాక్షి పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో పాల్గొన్న చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



హైదరాబాద్ జిల్లా టీజీవో డైరీ 2025 నీ శ్రీ ఆకునూరు మురళి విద్యా కమిషన్ చైర్మన్ గారికి బహుకరించడం జరిగింది.

# టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా నియమితులయిన కుర్రాడి శ్రీనివాస్‌ను నియామక పత్రాన్ని అందజేసిన కేంద్ర సంఘం నేతలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిఎన్‌జిఓస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా కుర్రాడి శ్రీనివాస్‌కు పదోన్నతి కల్పిస్తూ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీలుకల్సి సోమవారం తగిన నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం మారం జగదీశ్వర్,ఎస్.ముజీబ్‌హుస్సేనీలు మాట్లాడుతూ జిల్లా నూతన అధ్యక్ష,కార్యదర్శులుకల్సి సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను ముందుకు కొనసాగించాలన్నారు. ఉద్యోగులు సమస్యలే ప్రధాన భాద్యతగా భావించాలని,రాష్ట్రంలోనే హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో అగ్రస్థానంలో నిలిచిందని, అదే ఒరవడిని కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం నూతన జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ మాట్లాడుతూ తనమీద ఎంతో నమ్మకంంచి జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు కేంద్ర సంఘం అధక్షులకు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులకు, జిల్లా కార్యవర్గానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం 'ప్రోగ్రాం హెడ్, అసిస్టెంట్ డైరెక్టర్(ప్రోగ్రాం)'గా రమేష్ సుంకసారి


ముషీరాబాద్/ రవీంద్రభారతి మేజర్ న్యూస్ : ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రోగ్రాం హెడ్, అసిస్టెంట్ డైరెక్టర్ (ప్రోగ్రాం)గా రమేష్ సుంకసారి బాధ్యతలు స్వీకరించారు. ఆ పదవిని చేపట్టిన తొలి తెలంగాణ అధికారిగా ప్రత్యేక గౌరవం పొందారు. ఇప్పటికే ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ హోదాలో ఆయన బాతాఖాని, మధురిమ కార్యక్రమాల రూపకల్పనలో తనదైన ముద్రవేశారు. ఆదివారం వసంతపంచమి సందర్భంగా నిరాడంబరంగా రమేష్ సుంకసారి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హాజరైన డ్యూటీ ఆఫీసర్లు, ఇంజినీర్లు, అనౌన్సర్లు , ఆకాశవాణి సిబ్బంది, విశ్రాంత అధికారులు..రమేష్ సుంకసారి ప్రోగ్రామ్ హెడ్ హోదాలో ఆకాశవాణి కీర్తి, ప్రతిష్టతలను వినూత్న, విజ్ఞాన కార్యక్రమాల ద్వారా ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు



## నేషనల్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2025,

# 32వ ఎడిషన్‌కు హైసియా ఆతిథ్యం

### ప్రభుత్వ ఎస్ టీపీఐ–హైదరాబాద్, ఐటీఈ అండ్ సీ డిపార్ట్ మెంట్ సంయుక్త నిర్వహణ, హాజరు కానున్నా సీఎం రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు




హైదరాబాద్, మేజర్ న్యూస్ (బిజినెస్) :హైసియా (హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్ప్రైజెస్ అసోసియేషన్) తన ప్రతిష్టాత్మక నేషనల్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2025,32 ఎడిషన్ను ప్రకటించింది. 2025, ఫిబ్రవరి 11న హెచ్ఐసిసి (హాల్–1, 2,3)లో జరిగే ఈ సదస్సులో కాన్ఫరెన్స్, ప్రొడక్ట్ ఎక్స్ పో, యాన్యువల్ ఇండస్ట్రీ అవార్డ్స ఉంటాయి. ఈ సంవత్సరం శిఖరాగ్ర సమావేశం ఏఐ, బియాండ్ : భవిష్యత్తును వునర్ నిర్మాణం కోసంథీమ్ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక భూభాగం,సమాజం, వ్యాపారాలపై దాని దీర్ఘకాలిక ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, వాటి పరివర్తన అనువర్తనాలు, సామాజిక వురోగతి, సంస్థాగత వృద్ధి రెండింటినీ ఈ సదస్సు పరిశీలిస్తుంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఏజెంట్ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీల విప్లవాత్మక సామర్థ్యాన్ని ఈ కార్యక్రమం హైలైట్ చేస్తుంది, ఈ వురోగతి పరిశ్రమలను ఎలా వునర్ నిర్మాణం చేస్తుందో, అన్వేషిస్తుంది. లైఫ్ సైన్సెస్, సస్టెయినబుల్ సిస్టమ్స్ గ్రీన్ సాఫ్ట్ వేర్,ఇ గవర్నెన్స్ సిటిజన్ సర్వీసెస్, టాలెంట్, అంతకుమించి క్లిష్టమైన డొమైన్లలో కృత్రిమ మేధ పరివర్తన అనువర్తనాలపై చర్చలు దృష్టిపెడతాయి.హైసియా నేషనల్ సమ్మిట్ అవార్డ్స నగరంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పరిశ్రమ కార్యక్రమాల లో ఒకటి, మూడు దశాబ్దాలకు పైగా నగర సృజనాత్మక సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ [illegible], అనుకూలమైన వ్యాపార పర్యావరణ వ్యవస్థను ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి వందకు పైగా ఐటి పరిశ్రమ ప్రముఖులతో సహా వెయ్యి మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది. అవార్డుల కార్యక్రమంలో, ఎగుమతులు, ఉత్పాదకత, ఉత్పత్తి అభివృద్ధిలో ప్రధాన విజయాలు సాధించిన ఐటి, ఐటిఇఎస్ కంపెనీలు, స్టార్టప్ లను గౌరవించడానికి అవార్డులను ప్రదానం చేస్తారు.ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, అతిథులుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు హాజరుకానున్నారు. ముఖ్య అతిథులు ఐటీఈ అండ్ సీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, ఎస్టీపీఐ డైరెక్టర్ జనరల్ అరవింద్ కుమార్ పాల్గొననున్నారు.ఈ సందర్భంగా హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నందెళ్ల మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది జరిగే సదస్సు తమ అతిపెద్ద సదస్సు అవుతుందని, విస్తృతమైన సదస్సు, డైనమిక్ ఎక్స్ పో,విభిన్న ప్రపంచ,జాతీయ ఆలోచనాపరుల శ్రేణిని కలిగి ఉందన్నారు. సాంకేతికత, వ్యాపారం, సమాజ భవిష్యత్తుపై వారి ఇన్సైట్లను పంచుకునే ప్రముఖ వక్తల అసాధారణ జాబితాను రూపొందించాము.హార్ట్ఫుల్నెస్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకుడు దాజీ (కమలేష్ డి. పటేల్)కి ఆతిథ్యం ఇవ్వడం మాకు గౌరవంగా ఉంది. సాంకేతిక వురోగతితో నడిచే డైనమిక్ మార్పుల మధ్య వ్యక్తులు అంతర్గత స్థితిస్థాపకత ,సమతుల్యత ఎలా పెంపొందించు కోవచ్చో అతని ప్రసంగం అన్వేషిస్తుందన్నారు. సృజనాత్మకత నైతికత, మానవ ప్రవర్తన, సామాజిక వురోగతితో కలిసే కృత్రిమ మేధ ఆధారిత భవిష్యత్తు వైపు ఈ ఉత్తేజకరమైన ప్రయాణంలో మాతో చేరడానికి మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గ్లోబల్, నేషనల్ లీడర్లు: కమలేష్ డి పటేల్ (దాజీ), హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకుడు, హెచ్ఎఫ్ఎస్ రీసెర్చ్ గ్లోబల్ సీఈఓ ఫిల్ ఫెర్ష్ట, తంపీ కోషి, ఓఎన్డీసీ ఎండీ ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.సుబ్రమణియన్, అపోలో హాస్పిటల్స్ జాయింట్ ఎండీ డాక్టర్ సంగీతారెడ్డి, ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి, ఈవై సీనియర్ పార్ట్నర్ సౌరభ్ చంద్ర, కామన్వెల్త్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కన్సార్టియం ఛైర్మన్, బోర్డు సభ్యుడు విజయ్ రాయ్ తదితరులు పాల్గొంటారు అని తెలిపారు.ఈ సందర్భంగా హైదరాబాద్ లోని ఎస్టీపీఐ డైరెక్టర్ సి.కవిత మాట్లాడుతూ..ఐటీ కంపెనీలు సాధించిన విజయాలు,తెలంగాణలో అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ లకు గుర్తింపుగా గత కొన్నేళ్లుగా హైసియా వార్షిక సదస్సు, అవార్డు లకు ఎస్టీపీఐ సహ ఆతిథ్యం ఇస్తోందన్నారు. గత కొన్నేళ్లుగా, ఐటి పరిశ్రమలో తాజా ధోరణులపై ఇన్సైట్లు, దార్శనికత, కార్యాచరణ ప్రణాళికను తీసుకురావడానికి హైసియా ఈ కార్యక్రమం ఇతివృత్తాలను గుర్తిస్తోంది. ఈ సంవత్సరం థీమ్ ఏఐ బియాండ్: రీడిఫైనింగ్ ది ఫ్యూచర్ ప్రస్తుతం అత్యంత డిమాండ్ ఉన్న సమాచారం.2024 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ నుంచి ఎగుమతులు జాతీయ ఎగుమతుల్లో 16.8 శాతానికి పెరిగాయని చెప్పడానికి సంతోషిస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఐజాక్ రాజ్ కుమార్, హైసియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శేష ఎం రావు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ లో గాలి దయాకర్, డి.పోచంపల్లిలో గాలి శ్రీరాములు వార్ల నూతన గృహ ప్రవేశ వేడుకల కార్యక్రమంలో సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ –ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ లో విద్య, వైద్య సేవలకు స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అత్యధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నారని సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన వివిధ డివిజన్ల కార్పొరేటర్‌లు, బీఆర్ఎస్ యువ నేతలు పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబందించిన వివిధ డివిజన్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, రాసూరి సునీత రమేష్, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, బీఆర్ఎస్ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆరు లక్షల విలువ చేసే చెక్కులను రోగులకు అందించారు.

## బీజేపీ మహంకాళి జిల్లా నూతన అధ్యక్షుడు భారత్‌ను సత్కరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు రవి ప్రసాద్ గౌడ్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా నూతన అధ్యక్షునిగా నియమితులైన భరత్ గౌడ్‌ను అభినందిస్తూ శాల్వాతో సత్కరించిన రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ శుభాకాంఓలు తెలిపి నియోజకవర్గంలో బీజేపీ అభివృద్ధికి సహకరించి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, అజయ్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ మహంకాళి జిల్లా నూతన అధ్యక్షుడు భారత్‌ను సత్కరించిన మేధావి కన్వీనర్ కట్ట యుద్ధవీర్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నయామకమైన భరత్ గౌడ్‌ను మేధావి సెల్ కన్వీనర్ కట్ట యుద్ధ వీర్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ కె. నాగేశ్వర్ రెడ్డి, మహంకాళి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు నరేష్ మాదిగ, సీనియర్ నాయకులు వినయ్, యువ మోర్చా నాయకులు సాగర్ మరియు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనా శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పై చర్యలు తీసుకోవాలని




## - జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితులు

దుబ్బాక/అక్బర్ పేట భూంపల్లి సూర్య మేజర్ న్యూస్: మండలంలోని భూంపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘానికి సంబంధించిన 22 మంది రైతులు. ఎం ఎన్ అర్ ఈ జి ఎస్ నిధుల ద్వారా వ్యవసాయ పొలాల వద్ద కల్లాలు ఏర్పాటు చేసుకోవడానికి దరఖాస్తు చేసుకోగా వాటికి సాంక్షన్ రాలేదని చెప్పి వేరే వారి పొలాలలో పోయించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. ఈ కాంట్రాక్ట్ తానే చేసుకోవడం జరిగింది. ఇట్టి విషయమై గ్రామపంచాయతీ వద్ద మాట్లాడగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మంత్రికి చెప్తారా సీఎంకు చెప్తారా మీ బుద్ధున్న చోట చెప్పుకోండి అని చెప్పేసి ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడుతూ దౌర్జన్యంగా దాడికి దిగడం జరిగిందన్నారు. ఈ విషయమై మిరుదొడ్డి ఎంపీడీవో కార్యాలయంలో గణేష్ రెడ్డి, జైపాల్ రెడ్డి కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివారం రోజున ఎక్కడైతే మాకు ఏర్పాటు చేయాల్సిన కళల వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేసి మాపైన బూతు మాటలు తిడుతూ దాడికి యత్నించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు శ్రీకృష్ణ యాదవ సంఘం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## తెలుగు సాహిత్యం-అంబేద్కర్ ప్రభావం అంశంపై ఈనెల 8,9న సదస్సు



సిద్దిపేట:మేజర్ న్యూస్: ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుకొని రచయితలను సమీకరించి జ్ఞాన చైతన్యాల విస్తరణకు అవసరమైన అధ్యయనాలు చేస్తుందని అందులో భాగంగానే సిద్దిపేటలోని విపంచి కళా నిలయంలో ఈనెల 8,9వ తేదీలలో జాతీయ వార్షిక సదస్సు నిర్వహిస్తున్నామని ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక ప్రతినిధులు అనిశెట్టి రజిత, కాత్యాయని విద్మహే,రామలక్ష్మి,శాంతి ప్రబోధ,షహనాజ్ బేగంలు తెలిపారు.సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమ కరపత్రికను వేదిక ప్రతినిధులు ఆవిష్కరించారు.
అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేటలోని విపంచి కళా నిలయంలో నిర్వహించే జాతీయ వార్షిక సదస్సు తెలుగు సాహిత్యం అంబేద్కర్ ప్రభావం అనే అంశం మీద కొనసాగుతుందన్నారు.ఈ సదస్సులో నందిని సిద్ధారెడ్డి,అల్లం నారాయణ,ఆచార్య మధు జ్యోతి, జిలకర శ్రీనివాస్ లతోపాటు రెండు రాష్ట్రాల ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక నాయకులు పాల్గొంటారని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా కవి సమ్మేళనం,గేయాలు,ఉపన్యాసాలుంటాయని తెలిపారు.సాహితీవేత్తలు,అంబేద్కర్ వాదులు,సామాజిక వేత్తలు,విలేఖరులు,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తడ్కపల్లి ఆవాస విద్యాలయంలో ఘనంగా వసంత పంచమి పూజలు



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా అర్బన్ మండలం తడ్కపల్లిలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం ప్రాంగణంలోని శ్రీ సరస్వతి మాత ఆలయంలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉదయం శ్రీ గాయత్రి యజ్ఞంతో మొదలైన పూజా కార్యక్రమాల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి ఘనంగా పూజలు చేశారు.అనంతరం ఆవాస విద్యాలయ కార్యదర్శి మంతపురి నారాయణ విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా వారు సరస్వతి మాత విశిష్టత గురించి వివరించారు.రేపటి భవిష్యత్తుకు ఇలాంటి కార్యక్రమాలకు శిశు మందిరాలు నిలయాలు కావడం క్రమశిక్షణ,విలువలతో కూడిన విద్య నేటి ప్రపంచంలో అంతరించిపోతున్న తరుణంలో శిశు మందిరాలు కాపాడుతున్నాయన్నారు.విద్యార్థులు ఎప్పుడూ కూడా చదువుకే అంకితం కాకుండా ప్రస్తుత సమాజంలో శారీరక,మానసిక బౌద్ధిక,ఆధ్యాత్మికంగా పిల్లలు ఎదగాలని శిశు మందిరాలు వాటికి నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం జిల్లా అధ్యక్షులు తడకమడ్ల ఈశ్వరయ్య,పాఠశాల అధ్యక్షులు కొమురవెల్లి శేఖరం,పాఠశాల సహా కార్యదర్శి మాంకాల లింగమూర్తి,కమిటీ సభ్యులు కాసా నాగరాజు,అకాడమిక్ ఇంచార్జ్ విజయలక్ష్మి,ప్రధానాచార్యులు ముద్దుల నవీన్,ఆచార్య బృందం, విద్యార్థులు,విద్యార్థినీ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అడవి జంతువుల సంరక్షణకు చర్యలు చేపడతాం



రామాయంపేట మేజర్ న్యూస్ : రామయంపేట్ అటవీశాఖ అధికారి విద్యాసాగర్.. రామయంపేట ఫిబ్రవరి 3 (సిరి న్యూస్) అడవి ప్రాంతీయ సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో అటవీ రేంజ్ అధికారి కార్యాలయంలో సోమవారం రామాయంపేట అటవీ రేంజ్ అధికారి విద్యాసాగర్ తెలిపారు. నార్సింగి మండలం వల్లూరు 44 జాతీయ రహదారిపై గత నెల 30న రాత్రి సమయంలో అడవిలో నుండి చిరుత పులి రోడ్డు అవుతలి వైపునకు దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందిందని తెలిపారు.ఈ నేపథ్యంలో జాతీయ రహదారి అధికారులు అటవీ జంతువుల సంరక్షణ కోసం అండర్ పాసులు నిర్మాణం చేపట్టాలని అయన తెలిపారు.కొన్ని అడవి జంతువులు రాత్రి వేళలో వాటి ఆహారం కోసం మరియు నీటి కోసం రోడ్లు దాటుతున్న క్రమంలో అనేక జంతువులు రోడ్డు ప్రమాదాలకు గురవుతూ మృతి చెందుతున్నాయని అయన తెలిపారు.ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని జాతీయ రహదారి అధికారులు వెంటనే అండర్ పాసులు నిర్మించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని,అటవీ ప్రాంతంలో జంతువుల ఫోటోలతో కూడిన బోర్డులు పెట్టాలని,అదేవిధంగా అటవీ ప్రాంతంలో జంతువుల సంరక్షణ కొరకు ఫెన్సింగ్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు.రామాయంపేట రేంజ్ పరిధిలో అటవీ ప్రాంతంలో వాహనాలు నడిపే ప్రజలు ఏవరైనా జంతువులు రాత్రి వెళ్లలో కనిపించినట్లయితే వాహనాలు నెమ్మదిగా నడిపి వన్యప్రాణులను రక్షించే విధంగా వాటిని కాపాడాలని అయన సూచించారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



మద్దూర్/మేజర్ న్యూస్ : ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోనున్నట్లు మద్దూర్ తహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ గఫూర్ రహీం అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మార్చ్ 3వ తేదీ వరకు ఎన్నికల నియమావళి అమలులో ఉంటుందన్నారు. గ్రామాలలో అనుమతులు లేకుండా ఇలాంటి ఎన్నికల ర్యాలీలు ప్రచారాలు నిర్వహించవద్దన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో రాజకీయ పార్టీలకు సంబంధించిన చిహ్నాలు జెండాలు వంటి వాటిని ఉండకుండా చూసుకోవాలన్నారు. ఉమ్మడి మండలంలోని ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనేందుకు వీలుగా మద్దూర్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## తూప్రాన్ పర్మిట్ రూముల్లో మందు సేవించి వ్యక్తి మృతి

### - కల్తీ మందు సేవించి వృత్తి చెందినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని స్థానిక నర్సాపూర్ చౌరస్తాలో పర్మిట్ రూములో వ్యక్తి మద్యం సేవించి మృతి చెందిన ఘటన తూప్రాన్ పట్టణంలో చోటుచేసుకుంది వివరాల ప్రకారం వెంకటేశ్వర వైన్ షాప్ పక్కన ఉన్న పర్మిట్ రూమ్ కల్తీ మద్యం సేవించి అక్కడి అక్కడె మృతి చెందారు విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ద

## మందకృష్ణ ఆదేశాల మేరకు వాల్పోస్టర్ విడుదల



రామయంపేట మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7 తేదీన లక్ష డబ్బులు కార్యక్రమానికి సంబంధించి సోమవారం రామాయంపేటలో వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. రామాయంపేట మరియు మెదక్ జిల్లా వ్యాప్తంగా మాదిగ మాజీ ఉప కులాలు నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామంలో నుండి ప్రతి కుటుంబంలోని డప్పు సంకకు వేసుకొని ప్రతి కుటుంబం నుండి ఒకరు తరలి రావాలి హైదరాబాద్ లో జరిగే కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. వాల్ పోస్టర్ రిలీజ్ కార్యక్రమంలో పాతూరి రాజు మాది,గ లద్ద నర్సింహులు మాదిగ, మల్యాల కిషన్ మాదిగ, బొర్ర అనిల్ మాదిగ, ఎర్ర దుర్గం మాదిగ, గంగాపురం సంజు మాదిగ, ఎర్ర నరేష్ మాదిగ, అక్కిరిగారికి రాజు మాదిగ, రమేష్ మాదిగ, చిప్పకు సంపత్ మాదిగ, ఎర్ర రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో పడాలపల్లిలో

### కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడ్ సన్మానం



తూప్రాన్ మేజర్ న్యూస్ : తుఫాన్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు, గడిచిన ఐదు సంవత్సరాల కాలవ్యవధిలో చేసినటువంటి అభివృద్ధి పనులపై , మరియు కరోనా మహమ్మారి విజ్రుంభించిన సమయంలో కౌన్సిలర్ గారి సేవలు కామణీయం అని కొనియాడారు. సంఘం సభ్యులు ఒక్కొక్కరిగా మాట్లాడుతూ ప్రశంసల వర్షం కురిపించారు ఈ ఈ కార్యక్రమానికి అంబేద్కర్ సంఘంలోని అన్న తమ్ముళ్లు అక్క చెల్లెలు అందరూ కలిసి శాలువాతో సత్కరించారు.

# శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుపుకోవాలి

## ● పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

రామాయంపేట మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నిజాంపేట మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రానికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పట్టభద్రులు,టీచర్లకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఎన్నికల కోడ్ అమలు చేయడం జరిగిందని జిల్లాలో మండలానికి ఒక పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసామన్నారు. ఈ పోలింగ్ లో పట్టభద్రులకు,టీచర్లకు వేరువేరుగా పోలింగ్



స్టేషన్ల ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని. దీనిలో భాగంగా నిజాంపేట మండలంలోని పోలింగ్ కేంద్రం లో డ్రింకింగ్ వాటర్,టాయిలెట్స్, లైటింగ్స్ అన్ని అందుబాటులో ఉన్నాయన్నారు.అసెంబ్లీ, పార్లమెంట్,ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు వాడుకున్నామని.ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ పత్రాలను ఉపయోగించుకుంటామని. బ్యాలెట్ పత్రాల ప్రింటింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ నామినేషన్ల పర్వం ప్రారంభమైందని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రచార విషయంలో తప్పకుండా ఆర్డీవో నుండి అనుమతి పొందాలన్నారు.ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ దృష్టిలో పెట్టుకుని శాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్క పార్టీ అభ్యర్థి,ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల కోడ్



నిబంధనలను పాటించాలని సూచించారు.మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగేలా అన్ని ఏర్పాటు పూర్తి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ కుమార్, ఆర్ ఐ ఇమాద్,తదితరులు పాల్గొన్నారు.




# లైబ్రరీలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి మాతకు పూలమాల వేసిన

## పాఠకులు లైబ్రేరియన్ రాజు కీసరి స్వామి

## డ్రగ్స్ కు దూరం అవుదాం.. పుస్తకానికి దగ్గరవుదాం.. అనే అంశం మీద అవగాహన

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: వసంత పంచమి పురస్కరించుకొని ఈ సందర్బంగా డ్రగ్స్ కు దూరం అవుదాం... పుస్తకానికి దగ్గరవుదాం.. అనే అంశం మీద సోమవారం రోజున లైబ్రరీలో అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈసందర్బంగా గ్రంథపాలకులు దాసరి రాజు మాట్లాడుతూ యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ పుస్తకాలకు దగ్గరగా ఉండడాలని పాఠకులకు అవైర్నెస్ నిర్వహించడం జరిగింది. పాఠకుల కోరిక మేరకు కొన్ని స్టడీ చేర్స్ కూడా అందించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో కిసరి స్వామి మాట్లాడుతూ యువత దేశ అభివృద్ధికి పాటుపడే అవసరం ఉందని ఈ దేశం విద్యార్థుల నుండి ఏదో ఒక మంచి కోరుకుంటున్నదని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు అనే విషయం మర్చిపోవద్దని ఈ దేశంలో టెక్నాలజీ పరంగా ముందుకు తీసుకపోవలసిన బాధ్యత ప్రతి పౌరుని పైన ఉందని యువత విద్యార్థి దశ నుండే చెడుదారుల వెట్కపు ప్రయాణం చెయ్యకుండ బుక్స్ ను అలవాటు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు లైబ్రరీ కి రావడం ద్వారా బుక్స్ అలవాటు పడుతుందని అన్నారు. పుస్తకాల నుండి ఏదో ఒక మంచి విషయాన్ని నేర్పిస్తుందని భవిష్యత్తులో ఏ విధంగా నడవడిక ఉండాలో పూస్తకాల నుంచి నేర్చుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి అని పేర్కొన్నారు. 1987 లో అంతర్జాతీయ డ్రగ్స్ సదస్సు జరిగిందని మనం కూడ మన గ్రామాలలో డ్రగ్స్ వైపు యువత విద్యార్థులు అలవాటు పడకుండా గ్రామాల్లో సైతం చైతన్యన్ని ప్రజలతో నింపి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేటట్టు చేయాలన్నారు. అప్పుడే ఒక చదువు కున్నా యువతగా మనం న్యాయం చేసే వాళ్ళం అవుతమన్నారు. డ్రగ్స్ బారిన పడితే ఆనేక ఇబ్బంది




లు తలెత్తుతాయని ముఖ్యంగా మానసికంగా మన ఎదుగుదల మీదా ప్రబావం ఉంటుందన్నారు. సాధ్యమైనంతవరకు మన వంతు కృషి చెయ్యాలనికొరారు. సమాజ నిర్మాణానికి మన వంతు బాధ్యతగా నిర్వర్తించవలసిన అవసరం ఉందని ఇప్పుడున్న పరిస్థితులలో యువత స్మార్ట్ ఫోన్ ల వైపు సమయాన్ని కేటాయించ కుండా లైబ్రెరీ పుస్తకాల వెట్కపు ప్రయాణం చెయ్యాలని తెలియజేశారు. మరాటి స్వామి మాట్లాడుతూ యువత లైబ్రరీని వినియోగించుకుంటూ తనదైన ఒక సంకల్పంతోనే తన తోటి విద్యార్థులను కూడా ప్రతి ఒక్కరికి చెప్పుతూ మత్తు పదార్థాల గురించి ఇంటి పెద్దవాళ్లకు గ్రామంలో విచారిస్తూ మత్తు పదార్థాల గురించి తెలియజేయడం మీ గ్రామానికి మీ యొక్క అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు రాకేష్ అఖిల సారిక శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు : పాఠశాల కరస్పాండెంట్ మిద్దెల యాదగిరి



సిద్ధిపేట , మేజర్ న్యూస్ : చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మ దినం సందర్భంగా జరుపుకునే వసంత పంచమి వేడుకలను స్థానిక దేవి శిశుమందిర్ పాఠశాల ఆవరణలో సోమవారం రోజున పాఠశాల కరస్పాండెంట్ మిద్దెల యాదగిరి సరస్వతీ చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతో పాటు ఆధ్యాత్మికం అలవాటు చేసుకోవాలన్నారు.సమయాన్ని వృధాచేయకుండా ఉపాధ్యాయులు సూచించిన అంశములు పాటిస్తూ భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలనీ కోరారు.వసంత పంచమి విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసం చేయించినచో చిన్నారుల్లో గ్రహణశక్తి ,జ్ఞాపకశక్తి,ధారణ శక్తి, మేధా శక్తి పెంపొంది చక్కటి బి విద్యావంతులు అవుతారనే నమ్మకంతో సరస్వతి జన్మదినం రోజున అక్షరాభ్యాసం చేయిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న

## ఎమ్మెల్యే గూడెం మైహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.జిన్నారం మండల పరిధిలోని శివానగర్ గ్రామంలో లో ఏర్పాటు చేసిన మల్లికార్జున స్వామి కళ్యాణ మహొత్సవం, జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు సాంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. స్వామివారి ఆశీస్సులతో, నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచులు రేఖా కృష్ణ, పూజారి రాజు, జనార్ధన్, ఆంజనేయులు, శివరాజ్, మాజీ ఎంపీటీసీ మహేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ పీర్ల దర్గా దగ్గర మంగలి సంగయ్య కొడుకుల పుట్టు పంచల కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ళ సంజీవ రెడ్డి పాల్గొన్నారు చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ గౌడ్ ఆర్యన్ సంతోష్ పెరు మాన్ల దేవేందర్ పెరుమాళ్ గౌడ్ సంగమేశ్వర్ మక్త లక్ష్మాపూర్%జుఇ% ఎంపీటీసీ స్వప్న శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కుకునూరుపల్లిలో నూతన ఎంపీడీవో కార్యాలయం ప్రారంభం

## ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన రాంప్రసాద్



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : కుకునూరుపల్లి మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో గా మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించిన రాంప్రసాద్,అంతకుముందు ఎంపీడీవో కార్యాలయంలో వేద పండితుడితో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎంపీడీవో కార్యాలయం అధికారులు ప్రారంభించారు.పలువురు అధికారులు ఎంపీడీవో రాంప్రసాద్ ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి కొండపాకలో సూపర్డెంట్ గా విధులు నిర్వహించనాని మరియు నూతన కుకునూరుపల్లి మండలనికి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు.ఈకార్యక్రమంలో కొండపాక ఎంపీడీవో వెంకటేశ్వర్లు,తాహసిల్దార్ సుజాత,ఎస్ఐ శ్రీనివాస్,స్పెషల్ ఆఫీసర్ నాగరాజు,ఏపిఎం మహ్మద్ అలీ,ఎఇ తిరుపతి,ఎఓ గోవింద రాజు,మండల పంచాయతీ సెక్రెటరీ సీసీలు,సిఎలు, తదితర పాల్గొనడం జరిగింది.

# క్యాన్సర్ చికిత్సలో ప్రొఫెషనలిజం ముఖ్యం

- నేడు ప్రపంచ క్యాన్సర్ దినం
- డాక్టర్ నాగేంద్ర పర్వతనేని సీనియర్ కన్సల్టెంట్, సర్జికల్ అంకాలజీ విభాగాధిపతి కిమ్స్ ఆస్పత్రి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): క్యాన్సర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి. ఇది రోగి శారీరక ఆరోగ్యం, భావోద్వేగ, సామాజిక, మానసిక శ్రేయస్సుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. క్యాన్సర్ నిర్ధారణ కాగానే జీవితం అనిశ్చితిగా ఉంటుందని, లేదా మరణిస్తామన్న భయాన్ని రేకెత్తిస్తుంది. ఇది రోగి, వారి కుటుంబసభ్యుల్లో విపరీతమైన ఆందోళనకు దారితీస్తుంది. దీనివల్ల షాక్, అపనమ్మకం, విచారం, కోపం లేదా తమ భవిష్యత్తుపై నియంత్రణ లేకపోవడం వల్ల నిస్సహాయత రూపంలో బయటపడుతుంది. సాధారణంగా శస్త్రచికిత్స లేదా కీమోథెరపీ లేదా రేడియేషన్ లాంటి చికిత్సతో రోగికి ఎదురయ్యే శారీరక సవాళ్లు దీని తర్వాత ఉంటాయి. చికిత్స తర్వాత శారీరక సమస్యలు, నొప్పి లేదా మొత్తం జీవన నాణ్యతలో తగ్గుదల లాంటి దుష్ప్రభావాలు ఉండచ్చు. చికిత్స ఖర్చు, సామాజిక సంబంధాల్లో ఉండే ఒత్తిడి లాంటివి కూడా కొంత భయపెడతాయి. క్యాన్సర్ చికిత్స ఖరీదైనది. ఆరోగ్యబీమా లేకపోతే పెద్ద ఆర్థిక భారం కావచ్చు. చికిత్స చాలాకాలం ఉంటుంది. రోజువారీ జీవనానికి ఆటంకాలు కలిగించడం, సమాజంలో ఎలా చూస్తారనే ఆందోళన కారణంగా కుటుంబం, స్నేహితులలో బంధాలను కూడా ఇది దెబ్బతీస్తుంది. ఈ సవాళ్లు చాలావరకు ఒంటరితనం, అనిశ్చితికి దారితీస్తాయి. క్యాన్సర్ చికిత్సలో వైద్యులకు నైపుణ్యం ఉండడం మాత్రమే సరిపోదు. రోగి శారీరక, మానసిక, సామాజిక అంశాలనూ పరిష్కరించే ప్రొఫెషనలిజం ఉండాలి. క్యాన్సర్ చికిత్సలో వైద్యులకు కరుణ, సహానుభూతి ఉండాలి. స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులతో సహా చాలామంది వైద్య సిబ్బందికి క్యాన్సర్ చికిత్స చేసే జ్ఞానం,నైపుణ్యం, అనుభవం ఉంటాయి. చాలామంది సాక్ష్యాల ఆధారిత చికిత్సలు చేస్తారు. ఇది చాలా ప్రభావవంతమైనది. అదే సమయంలో రోగి ఆలోచనలను అర్థం చేసుకోవడం వైద్యులకు చాలా ముఖ్యం. రోగి ఆందోళన ఏంటన్నది తెలుసుకోవడం, వాటిని సున్నితంగా..గౌరవంగా పరిష్కరించడం అవసరం. చికిత్స నిర్ణయాలు, ప్రాధాన్యతలలో వైద్యుడు రోగి ఆలోచనలను గౌరవించాలి. రోగి వ్యక్తిగత గోప్యతను ఎప్పుడూ కాపాడాలి. చికిత్సాకాలం అంతటా రోగి, వాళ్ల కుటుంబంతో స్పష్టమైన, నిజాయితీతో కూడిన కమ్యూనికేషన్ చాలా ముఖ్యం. వయస్సు, లింగం, జాతి, సామాజిక ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రోగులందరినీ హుందాగా, గౌరవంతో చూడాలి. భీమా కవరేజి ఉందా, లేదా సొంత డబ్బు ఖర్చుపెడుతున్నారా అనేది కూడా గమనించాలి. దీర్ఘకాలంలో అయ్యే ఖర్చు గురించి రోగి, కుటుంబంతో చర్చించాలి, బడ్జెట్ రూపకల్పన అవసరం. రోగి ఆర్థిక, సామాజిక నేపథ్యాన్ని బట్టి.. వైద్యుడు చికిత్స చేయాలి. అనవసరంగా ఖరీదైన పరీక్షలు, మందులు సూచించకూడదు. ఆకలితో ఉన్న వైద్యుడు ఎక్కువ సూచిస్తాడని చెబుతారు. వైద్య చికిత్స వల్ల పడే ఆర్థికభారం గురించి వైద్యుడు ఎల్లప్పుడూ ఆలోచించాలి. కొంతమంది వైద్యులు ఖరీదైన మందులు లేదా అనవసరమైన పరీక్షలను సూచించడం ద్వారా వారికి వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాలు కలగొచ్చు. ఇందుకు చాలా కారణాలు ఉంటాయి. కొందరు వైద్యులు తర్వాత వచ్చే సమస్యల నుంచి తమను తాము రక్షించుకోవడానికి, తమపై కేసులు నివారించడానికి ఎక్కువ పరీక్షలు రాస్తారు. మరికొందరు ఆర్థిక ప్రయోజనాల కోసం అలా చేస్తారు. అనవసరమైన పరీక్షలు, మందులను సూచించడం ద్వారా వైద్యులు చికిత్స కంటే ఆర్థిక లాభానికి ప్రాధాన్యం ఇవ్వకూడదు. ఇది రోగికి సేవ చేయడానికి లంచం తీసుకోవడం లాంటిదే అవుతుంది. రోగి చికిత్స కంటే ఆర్థిక లాభానికి ప్రాధాన్యమిచ్చే వైద్యుల మనస్తత్వం దురాశ వల్ల కావచ్చు. నైతిక సూత్రాలు లేకపోవడం వల్ల అలాంటి వైద్యులు డబ్బుకు లొంగిపోతారు. వారిలో కొందరు తమ చర్యలను సమర్థించుకోవచ్చు. చికిత్స వల్ల ఆర్థిక భారం ఉన్నా..కొన్నిసార్లు ఖర్చులు ఆరోగ్య ప్రయోజనాలను మించిపోతాయని కొంతమంది వైద్యులు రోగులకు.కుటుంబాలకు సలహా ఇస్తారు . రోగి, వాళ్ల కుటుంబానికి చికిత్స సమాచారం, వారి ఎంపికలు, ఖర్చు గురించి పూర్తి సమాచారం ఇవ్వాలి. చికిత్స ఆరోగ్యాన్ని అందించడం కంటే సంపదను లాక్కుంటుంది అనిపించకూడదు. రోగి ఏం చేయాలి? రోగులు తమ ప్రతి అపాయింట్మెంట్ కంటే ముందు తమ పరిస్థితి, అందుబాటులో ఉన్న చికిత్స పద్ధతులను పరిశోధించాలి. ఆ తర్వాత చికిత్స ప్రణాళిక లేదా ఖర్చు గురించి అనుమానం వస్తే.. వారు సెకండ్ ఒపీనియన్ తీసుకోవాలి. రోగి వద్ద తన చికిత్స రికార్డులు ఎప్పుడూ ఉండాలి. డాక్టర్ హడావుడిగా ఉన్నారనిపిస్తే, తమ ఆందోళనలను పట్టించుకోకపోతే అప్పుడు మీరు వేరే వైద్యుడి వద్దకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని అర్థం. వైద్యుడు దుష్ప్రవర్తన లేదా అనైతిక ప్రవర్తనకు పాల్పడితే, నియంత్రణ అధికారులకు లేదా మెడికల్ బోర్డుకు ఫిర్యాదు చేయవచ్చని కుటుంబసభ్యులు తెలుసుకోవాలి. తోటి వైద్యులు కూడా, అలాంటివి గమనిస్తే వెంటనే ఫిర్యాదుచేయాలి. చెడ్డ వైద్యులను పట్టుకోవడం కష్టం, కానీ రోగికి మంచి వైద్యం అందుతుందని నిర్ధారించడానికి చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. కొందరు వైద్యులు మానిప్యులేటివ్ కౌన్సెలింగ్ పద్ధతుల ద్వారా దుర్వినియోగం, మరణాలకు జవాబుదారీతనాన్ని తప్పించుకోవడానికి ప్రయత్నించవచ్చు. కొన్నిసార్లు వైద్య రికార్డులను తారుమారు చేయొచ్చు లేదా తప్పుడు విషయాలు సృష్టించడానికి, సాక్ష్యాలు దాచడానికి ఇతర వైద్యులతో కలిసి కుట్ర చేయవచ్చు. అవకతవకలు జరిగినట్లు అనుమానం వస్తే న్యాయ సలహా తీసుకోవడం ముఖ్యం. రోగి అవసరాలు, క్లినికల్ మార్గదర్శకాలు, వారి నైతిక సూత్రాలను కలిగి ఉన్న వైద్యుడి నిర్ణయ ప్రక్రియను చాలాఅంశాలు ప్రభావితం చేస్తాయి. ఏదేమైనా, ప్రొఫెషనలిజానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, చాలామంది క్యాన్సర్ రోగులు, వాళ్ల కుటుంబాల జీవితాలను వైద్యులు గణనీయంగా మార్చగలరు. అత్యంత సంక్లిష్టమైన క్యాన్సర్ వల్ల ఎదురయ్యే సవాళ్లను గౌరవం, ఆశతో నావిగేట్ చేయడంలో రోగులకు సహాయపడటానికి ఆసుపత్రుల సుపరిపాలన చాలా ముఖ్యం.

## అపోలో క్యాన్సర్ సెంటర్స్ క్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భాశయ క్యాన్సర్ టీకా డ్రైవ్ ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 2025: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం (ఫిబ్రవరి 4) సందర్భంగా, అపోలో క్యాన్సర్ సెంటర్స్ క్యూర్ ఫౌండేషన్ సంయుక్తంగా ఉచిత హెచ్పీవీ టీకా డ్రైవ్ను ప్రారంభించాయి. ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి జూబ్లీహిల్స్ అపోలో క్యాన్సర్ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫిబ్రవరి నెలంతా జూబ్లీహిల్స్ అపోలో క్యాన్సర్ సెంటర్ లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మహిళలకు ఉచితంగా హెచ్పీవీ టీకాలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్, సికింద్రాబాద్లోని అనాథ బాలికలకు కూడా ఉచితంగా టీకాలు అందిస్తున్నారు. అపోలో క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ, సర్వైకల్ క్యాన్సర్ను పూర్తిగా నివారించేందుకు టీకాలు అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం అని తెలిపారు. క్యాన్సర్ పై అపోహలను తొలగించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు అవసరమని అన్నారు. సినీ నటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో భాగం కావడం గర్వంగా ఉంది. క్యాన్సర్ను ముందుగా గుర్తించి చికిత్స చేయించుకోవడం ఎంతో ముఖ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్, హీమాటో ఆంకాలజిస్ట్



బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ నిపుణురాలు డాక్టర్ పద్మజా లోకిరెడ్డి, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ఆంకోసర్జన్ సార్కోమా స్పెషలిస్ట్ డాక్టర్ రాజీవ్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎస్వీఎస్ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత టీకా డ్రైవ్ ద్వారా క్యాన్సర్ను ముందుగా గుర్తించి నివారించేందుకు అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని నిర్వాహకులు తెలిపారు.

ఖైరతాబాద్ నియోజకవర్గం లోని బంజర హిల్స్ డివిజన్ రోడ్ నెంబర్ 11 ఉదయ్ నగర్ బంజారాహిల్స్ లో వసంత పంచమిని పురస్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ సరస్వతీ దేవి పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకుల తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు రమణ , నజీర్, రాజ్ కుమార్ పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/హైదరాబాద్**



## సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు

### ఆలయానికి పోటెత్తిన భక్తజనం

### ఆలయ ఈవో ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :వసంత (శ్రీ) పంచమి పర్వదినమును పురస్కరించుకొని శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో సోమవారం ఉదయం 4.30 ని.లకు శ్రీ సరస్వతి మాత అమ్మవారికి ప్రత్యేక అభిషేకము, అలంకరణ అనతరము సామూహిక అక్షరాభ్యాసములు, అన్నప్రాసనలు నిర్వహించడం జరిగినది. అధిక సంఖ్యలో భక్తులు వారి చిన్నారులకు అక్షరాభ్యాసములు నిర్వహించుకోవడం కొరకు దేవస్థానమునకు విచ్చేయగా ఆలయ అర్చకులు వారిచే అక్షర స్వీకార పూజలు నిర్వహించడం జరిగినది.
అక్షరాభ్యాసముల వద్ద భక్తులకు ఎండల నుండి ఉపశమనం కొరకు టెంట్లు వేసి సౌకర్యవంతముగా ఏర్పాట్లు చేయడం జరిగినది. ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య ఆధ్వర్యములో ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది భక్తులకు సౌకర్యవంతముగా అక్షర స్వీకార కార్యక్రమము నిర్వహించారు.

## కుల గణన జరగలేదు, ఐదు శాతం లేని శూద్రులకు,10శాంతం, 54 శాంతం ఉన్న బీసీలకు ఏమిస్తారు, రెడ్డి రిజర్వేషన్లా ఇవి, ఇదెక్కడి రాజ్యాంగం మాలమహా నాడు.జాతీయ అధ్యక్షులు. శ్రీకృష్ణ



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : రాజ్యాంగలో లేని, విదేశి కులాలను దేశంలోకి పంపిస్తున్న ఆర్ ఎస్. ఎస్, భావజాలంతో మోడీ రిజర్వేషన్ లను అగ్రకుల సామాజికవర్గాలకు రిజర్వేషన్ లు కట్టబెట్టడం ఒప్పుకోమని. అసలు రాష్ట్రంలో కుల గణన జరగలేదని తూతూ మంత్రంగా మమ అనిపించి కుల గణన చేశామని చేతులు దులు పుకుంటున్న ప్రభుత్వం, కులాల వారీగా లెక్కలు ప్రకటించాలని శ్రీకృష్ణ డిమాండ్ చేసారు. రాజ్యాంగలో అగ్రకులకు చోటు లేదని పంబ్బతి గుర్తు చేశారు. కుల శాస్త్రీయత లే కుండా 5 శాంతం లేని సూద్ర కులాలకు, 10 శాంతం రిజర్వేషన్ లు ప్రధాని మోడీ ఎలా ఇచ్చారని, బీసీ ముసుగులో దేశాన్ని మోసం చేస్తున్న, ప్రధాని ఆటలు ఇక సాగవని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ ఎండ గట్టారు. 5శాతనికి మించి లేని అగ్రకులాలను 10శాతం గా చూపిస్తూ, 24 శాతంగా ఉన్న ఎస్సిలను 17 శాతనికి నికి పరిమితం చేసి, 60శాతం ఉన్న బీసీ లను, గిరిజనులను తక్కువ చేసి ప్రభుత్వం నివేదిక ఇవ్వడం వెనుక రాజకీయ కుట్రలు ఉన్నాయని ఈ కుల గణన పూర్తిగా అసంబద్దమని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ తీవ్రంగా ఆరోపించారు. ఈ సర్వే అగ్రకుల నాయకులు చేయించి నట్లు గా ఉందని దీని వెనుక భారీ కుట్రలు ఉన్నాయని దీన్ని ఎట్టి పరిస్థితి లో ఒక సామజిక బాధ్యత కలిగిన సంఘం గా మాల మహానాడు ఒప్పుకోదని శ్రీకృష్ణ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే తమ జనాభా కంటే వంద రెట్లు అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన అగ్రకుల నాయకులు తమ జనాభా ను ఎక్కువ చూపించి రాబోయే ఎన్నకల్లో లబ్ది పొందే విధంగా ఈ సర్వే చేయించారని గుర్తు సేనా సారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మ దిన%శీ% సందర్భంగా జరుపుకునే వసంత పంచమి వేడుకలను స్థానిక విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు మంగళ హారతులచే భారీగా తరలివచ్చారు.సామూహిక కుంకుమార్చనలు,గణపతి పూజ,సంకల్పము,అగ్ని ప్రతిష్టాపన,శ్రీ సరస్వతి మంత్ర ప్రయుక్త ఏకాదశి,పూర్ణాహుతి, శ్రీ సరస్వతి అష్టోత్తరం,ప్రవచనం,శాంతి మంత్రం వైదిక నిర్వాహకులు రాజపున్నయ్య శర్మ , రమేష్ శర్మ లు జరిపించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. బ్రాహ్మణోత్తములచే పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం జరుపబడింది.అనంతరం పాఠశాల డైరెక్టర్ సత్తు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతో పాటు ఆధ్యాత్మికం అలవాటు చేసుకోవాలన్నారు.సమయాన్ని వృధాచేయకుండా ఉపాధ్యాయులు సూచించిన అంశములు పాటిస్తూ భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలనీ కోరారు.వసంత పంచమి విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసం చేయించినచో



చిన్నారుల్లో గ్రహణశక్తి ,జ్ఞాపకశక్తి,ధారణ శక్తి, మేధా శక్తి పెంపొంది చక్కటి బి విద్యావంతులు అవుతారనే నమ్మకంతో సరస్వతి జన్మదినం రోజున అక్షరాభ్యాసం చేయిస్థారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సత్తు సుజాత, ప్రిన్సిపాల్ సుతారి ఆంజనేయులు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మంచాల సంపత్, తిరుమల రాణి, బాలమని,మంగ, స్వప్న, తార తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేచేసిన దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: మండల పరిధిలోని వివిధ మండలాలకు చెందిన బాధిత కుటుంబాలకు దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అదేశాల మేరకు సోమవారం రోజున పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన బిట్ల శివ కి 60 వేల రూపాయలు. తిమ్మాపూర్ గ్రామం రంగనబోయిన సంతోష్ గారికి 42.500/- రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగరి రవి, ఉపాధ్యక్షుడు కడుదూరి నరేందర్ రెడ్డి.బాధిత కుటుంబాలను చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద గుండవెల్లి తాజా మాజీ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి అంజి రెడ్డి యాడవరం భాస్కర్ మండల కనకయ్య దేవస్వామి 20 వార్డు దుబ్బాక మున్సిపల్ ఇంచార్జి ఐరేణి సాయి తేజ గౌడ్ శ్రీరామ్ సురేందర్ పాల్గొన్నారు.



## బీసీలపై మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది -బీసీ సెల్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్



బెజ్జంకి,సూర్యన్యూస్: రాష్ట్రంలో బీసీల కోసం చిత్తశుద్ధితో కృషి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజల ఆశీర్వాదంతో రాష్టంలో అధికారం చేపట్టిన అనంతరం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.పదేళ్లపాటు పరిపాలన కొనసాగించిన బీఆర్ఎస్ బీసీ కులాలను గుర్తించకుండా అణిచివేతకు గురిచేసిందని శ్రీకాంత్ మండిపడ్డారు.రాష్ట్రంలో బీసీల కోసం చిత్తశుద్ధితో కృషి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నిరూపితమైందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం బీసీ కుల గనన చేపట్టి అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టబోతుండడం ఇందుకు నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు.బీసీ కులగనన చేపట్టి బీసీ సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలకు మండల బీసీ కులాల తరపున శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వెల్మకన్న గ్రామం లో ఘనంగా

# వసంత పంచమి వేడుకలు



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండలం వెల్మకన్న గ్రామంలో భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయ క్షేత్రంలో సరస్వతి దేవి పుట్టినరోజు మాగసిద్ధ పంచమి సందర్భంగా పురోహితులు మురళీశర్మ, రవిప్రసాద్ శర్మ, ఉమాశంకర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అలంకరణ, పంచామృత అభిషేకము, నామ పారాయణం సరస్వతీ వృక్ష కాండము చేత చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు అమ్మవారి యొక్క మూల మంత్ర అక్షరములు, బీజాక్షరములు, వ్రాయబడినవి. విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసము కూడా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, మరియు గ్రామ పరిసర గ్రామాల విద్యార్థినీ విద్యార్థులు, భక్త జనులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ద్వారా భక్తులకు

# మంచినీటి సౌకర్యం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ తిరుమల స్వామి రథసప్తమి జాతర సందర్భంగా మంచినీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఆలయాన్ని సందర్శించామని మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు జాతర మూడు రోజులపాటు భక్తులకు త్రాగునీరు సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని.భక్తులకు సౌకర్యార్థం మంచినీటి నల్లాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రామిరెడ్డి, డైరెక్టర్ బజార్ రమేష్,మిషన్ భగీరథ హెల్పర్స్,పాల్గొన్నారు.

## వర్గీకరణ సాధించే వరకు పోరాడుతాం



బెజ్జంకి,సూర్యన్యూస్: వర్గీకరణ సాధించేవరకు పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు మంకాలి బాబు పేర్కొన్నారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత,ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో 7న ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నిర్వహించ తలపెట్టిన"లక్ష డప్పులు..వేల గొంతులు"మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని గూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో మహా ప్రదర్శనకు సంబంధించిన వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు.ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి మోదుంపెల్లి రాజు,నాయకులు మంకాలి బాలయ్య,నగేష్, బాబు,రామయ్య,వెంకటేష్,రాయమల్లు,పోషయ్య, చంద్రయ్య, పోచమల్లు,భూపేందర్,అంజి,నర్సయ్య,బయన్న,కొంరయ్య,అనిల్,బాబు,శేఖర్, బిట్టు,అజయ్,అరవింద్,శ్రీకాంత్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## పేట శిశు మందిర్ లో సామూహిక అక్షరాభ్యాసం



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : వసంత పంచమి పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో సోమవారం చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో హెూమం.. సరస్వతి మాతకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. పాఠశాల అధ్యక్షులు దాదిగారి గంగాధర్ ..మాజీ ఎంపీటీసీలు . నాయకులు సుభాష్ గౌడ్ దత్తు. విగ్రా %శీ% రాజన్ గౌడ్.. ప్రబంధకారిని సభ్యులు జంగం రాఘవులు.. బుగుడాల సాయిలు.. పున్నయ్య.. రామచంద్ర చారి.. ప్రధానాచార్యులు వీరప్ప.. అధిక సంఖ్యలో చిన్నారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నీలకంటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించించిన

## మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ వనిత భూమిరెడ్డి

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్బీవసంత పంచమి ప ం ్వ ది నా ని పురస్కరించుకొని దుబ్బాక 18 వ వార్డులో గల నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో సొమ్మవారం పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భూమి రెడ్డి. అనంతరం నీలకంఠ సమాజ కార్యవర్గ సభ్యులు దుబ్బాక మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ వనిత భూమిరెడ్డి దంపతులను శాలువాతో సన్మానం చేశారు.



# కరాటే పోటీల్లో దుబ్బాక మిరుదొడ్డి విద్యార్థులు సత్తా చాటారు

**- యువర్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ ఫౌండర్.. - కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ను ఛాంపియన్షిప్ కప్పుతో అభినందించారు..**



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్:రాష్ట్రస్థాయి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు 10 గోల్డ్ మెడల్స్ 9 సిల్వర్ మెడల్స్ 1 బ్రౌన్జ్ మెడల్ సాధించారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. వరల్డ్ నకాయమ షోటోకన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆదివారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఇన్విటేషన్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పలు రాష్ట్రాల నుంచి సుమారు 3000 మంది విద్యార్థులు పాల్గొనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం లచ్చ పేట మోడల్ స్కూల్ ఐశ్వర్య సిరివెన్నెల జ్ఞాన శ్రీ శృతి రిచిత గోల్డ్ మెడల్స్ సౌమ్య శ్రీ నిత్య విహాన్ సిల్వర్ మెడల్స్ మిరుదొడ్డి మోడల్ మోడల్ స్కూల్ హర్షిత గోల్డ్ మెడల్ దుబ్బాక మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అక్షిత భవ్య శ్రీ గోల్డ్ మెడల్స్ అక్షయ చరణ్ సిల్వర్ సిల్వర్ మెడల్స్ సరస్వతి గ్లోబల్ స్కూల్ అర్చన గోల్డ్ మెడల్ చైతన్య సిల్వర్ మెడల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అర్చన సిల్వర్ మెడల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనోజ్ తేజ సిల్వర్ మెడల్ గాయత్రి వివేకానంద విద్యాలయం నిశాల్ సిల్వర్ మెడల్ మాస్టర్ మైండ్ స్కూల్ హర్షవర్ధన్ గోల్డ్ మెడల్ ఋషి విద్యాలయం శ్రేయన్స్ బ్రౌన్జ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్స్ సిల్వర్ మెడల్స్ బ్రౌన్జ్ మెడల్ సాధించిన విద్యార్థులను. కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ను లచ్చపేట మోడల్ స్కూల్ బుచ్చిబాబు మిరుదొడ్డి మోడల్ స్కూల్ అర్చన ప్రియదర్శిని జెడ్ పి హెచ్ ఎండి జమీర్ సరస్వతి గ్లోబల్ స్కూల్ వెంకట్ రెడ్డి. పలు ప్రిన్సిపల్స్ రెంజుకీ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా



వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్, జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్ దూదేల సురేందర్ సుబ్బు అభినందించారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయించింది గుండు సున్నా

**- ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి తెలంగాణకు బడ్జెట్లో సాధించింది ఏమీ లేదు - ముఖ్యమంత్రి మంత్రులు తెలంగాణకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని మొరపెట్టుకున్న - మొద్దు నిద్ర వహించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం :దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామిగౌడ్**




దుబ్బాక/ అక్బర్ పేట భూంపల్లి సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం దారుణమని తెలిపారు. ఇద్దరు కేంద్ర మంత్రుల ఉండి రాష్ట్రానికి నిధులను రాబట్టడంలో విఫలమైనారని తెలిపారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలను గెలిపిస్తే కూడా వారు కూడా నిధులను తీసుకురావడంలో విఫలమైనారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో ఒక రూపాయి వసూలు చేస్తే తిరిగి తెలంగాణకు 40 పైసలు ఇస్తున్న బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో అన్యాయం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు కేంద్ర ప్రభుత్వానికి అనేక నివేదికల ద్వారా నిధులు కేటాయించాలని విభజన హామీలు నెరవేర్చాలని తెలిపిన. బిజెపి ప్రభుత్వం తెలంగాణపై కక్ష కట్టి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మర్క పద్మ గౌడ్ ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి పల్లె సుధాకర్ కూతురు చందు తదితరులు పాల్గొన్నారు.


# విద్యతోపాటు సంస్కారం నేర్పించడానికి సరస్వతి శిశు మందిర్ కృషి చేస్తుంది

**: మాజీ సరస్వతి శిశు మందిర్ ప్రధాన ఆచార్యులు వీరారెడ్డి అన్నారు**

రామాయంపేట మేజర్ న్యూస్: సోమవారం పట్టణంలోని అశోక్ సింగల్ సరస్వతి శిశు మందిర్ లో వసంత పంచమి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి మాతకు ప్రత్యేక పూజ కార్యక్రమం చేయడంతో పాటు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యాపీఠం ఆధ్వర్యంలో సరస్వతి శిశు మందిర్ 1972 నుండి చిన్నారులకు విద్యార్థులకు ఆత్మీయ ఆధ్యాత్మిక మానసిక వికాసం కోసం కృషి చేస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజల ఆచార్యులు12 వేల శిశు మందిరంలో విద్యార్థులకు విద్యనందిస్తున్నట్లుగానే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజల ఆచార్యులు కవిత, పండరినాథ్ తదిరులు పాల్గొన్నారు.



# దశదినకర్మ కు హాజరైన జడ్పిటిసి కొల్చారం



కొల్చారం మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ సత్యనారాయణ దశ దినకర్మ కు హాజరైన మాజీ జడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ దశదినకర్మకు హాజరై నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు అస్తమించిన అక్షర యోధుడు ఎమ్మెల్సీ సత్యనారాయణ తెలంగాణ ఉద్యమ పోరాటంలో ప్రత్యేక పాత్ర వహించారు తెలంగాణ ఉద్యమకారుడు ప్రముఖ జర్నలిస్టు ఆర్ సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర అవతరణ కొరకు ఎమ్మెల్సీ పదవిని త్యాగం చేసిన గొప్ప యోధుడు అనునిత్యం ప్రజా సమస్యల కోసం తన కథనాలను కనులకు కట్టినట్టు కథనాలు రాసిఉమ్మడి మెదక్ జిల్లాకే పేరు తెచ్చిన కొల్చారం మండలం గ్రామా వరిగుంతం గ్రామానికి చెందినకలం ఆర్ సత్యనారాయణ పలు దినపత్రికల్లో పనిచేసిన మెదక్ జిల్లా వార్తలు రాసి సేవలు అందించారు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు అత్యంత సన్నిహితుడుగాఉండి తెలంగాణ కోసంఎన్నో వార్తలు రాసిన అక్షర యోధుడుమాజీ ఎమ్మెల్సీఆర్ సత్యనారాయణ సోమవారం రోజున దశదినకర్మలో కుల్చారం మండలం వరిగుంతం గ్రామ-స్తులు చిన్నారపు ప్రభాకర్ పైతర రవితేజ రెడ్డి ఆది సత్యనారాయణ ఆది లక్ష్మయ్య గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు




కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వసంత పంచమి వేడుకలు సోమవారం నాడు ఘనంగా జరిపారు. వసంత సరస్వతి దేవి పుట్టిన రోజు అయిన వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పలకలు బహూకరించారు. అనంతరం అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ విఠల్, ఎంపీఓ కలిముల్లా, మాజీ సర్పంచ్ శివాంజనెయులు, లైన్మెన్ శివ కుమార్, కమిటి చైర్మన్ జగన్, మల్లేశం, డాక్టర్ సంఘమేశ్వర్, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ వాల్ పోస్టర్ విడుదల



రామాయంపేట మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హలో మాదిగ చలో హైదరాబాద్ లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమవారం నిజాంపేట మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలుకై హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ లక్ష డబ్బులు వేల గొంతుకలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మాదిగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మాట సుధాకర్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మటఅమర్,ఉపాధ్యక్షుడు కొమ్మాట రాజు, ప్రధాన కార్యదర్శి పాపిరాజు, లద్ద స్వామి,కొమ్మటస్వామి, గరుగుల భాను, కొమ్మాట విజయ్ కుమార్, బాగులు, ఎల్లం,తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ 7వ అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి వేడుకలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని 7వ అంగన్వాడి కేంద్రంలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు, వసంత పంచమి వేడుకలు పురస్కరించుకొని సరస్వతి మాతకు పూజలు, అంగన్వాడి టీచర్ ఇందిరా ఆధ్వర్యంలో సరస్వతి మాతకు పూజలు, పిల్లల కు బరువు కొలతలు పిల్లలు తక్కువ వేటు ఉన్నవారికి బలమైన ఆహార పదార్థాలు తినిపించాలని పిల్లలు బలంగా ఉంటారని పేర్కొన్నారు, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన నిర్వహించారు.